మొదటి మాట:

this work is completely based on m.j.akbar's "India: The Siege Within".all events described here are as portrayed in that book. corrections are welcome.

షేరు షేకు (షేర్ = lion)

భువిని వెలసిన స్వర్గ సీమది
మరులు గొల్పే దివ్య భూమది
హిమవంతుది పాద పద్మము
భరత మాతకు శిరో రత్నము

అట్టి తల్లి కి ప్రీతి పాత్రులు
కపట మన్నది లేని వారలు
దైవ మందే మదిని నిల్పిన
కష్ట జీవులు లోయ వాసులు

1846:
కాని కాలము దాపురించెను
రణము గెల్చెను ఆంగ్ల సేనలు
ప్రజల మాటే అసలు పట్టని
రాజు కమ్మెను లోయ భూమిని

జనుల మనసులు కృంగి పోయెను
వారి బ్రతుకులు చీకటాయెను
పేద జీవుల కష్ట మంతయు
వ్యర్థ పరిచెను రాజ భోగము

1905:
అట్టి దీనుల కాపు కాయగ
ఉద్భవించెను వీర సిమ్హము
సూఫి బోధలు దారి చూపెను
సైన్సు నేర్చెను బాలుడబ్దుల్

1931:
సాటి వారల దీన బ్రతుకులు
చూచి వగచెను షేకు అబ్దుల్
బూజు పట్టిన నాటి రాజులు
అదరి బెదరగ ఉద్యమించెను

లెక్క సేయని రాచ సేనలు
ఖైదు సేసిరి షేరు షేకును
జనుల క్రోధం బ్రద్దలవ్వగ
దండ సేసిరి బంది ఖానను

నిరంకుశులగు రాచ సేనలు
కాల్చి వేసిరి జనుల గుంపును
దేశమంతయు ఖిన్న మాయెను
రాజు పతనం దగ్గరాయెను

జనుల కోర్కెలు సమ్మతించక
తప్ప లేదిక లోమ రాజుకు
షేరు షేకుని విడిచి పెట్టెను
కొంత మార్పుకి సమ్మతించెను

1946:
ఆంగ్ల రాజ్యం అంత మొందగ
దేశ మంతా ఉద్యమించెను
లోమ లోనూ స్వేచ్ఛ కోసం
షేకు సేసెను "క్విట్టు" (quit) గర్జన

స్వేచ్ఛ కోసం జనులు సేసిన
హోరు ఘోషకి రాజు బెదరెను
ఖైదు సేసెను తిరిగి షేకును
నిరంకుశుడై హింస సేసెను

లోమ జరిగిన అణచివేతకు
క్రుద్ధులాయెను గాంధి నెహ్రూ
షేకు సాహెబ్ స్వేచ్ఛ కోసము
పయన మాయెను నెహ్రూ లోమకు

రెండు కాశ్మీర్ కన్న బిడ్డలు
ప్రాణ మిత్రులు, గొప్ప నేతలు
నెహ్రూ షేకులు నడుం కట్టిరి
రాచరికముకు నడుం విరుగగ

నెహ్రూ సైతము లెక్క సేయక
రాచ సేనలు ఖీదు సేసిరి
ఢిల్లి నుంచి కబురు వచ్చెను
గాంధి నుండి నెహ్రూ కోసము

షేకు సాహెబ్ ఖైదు నుండగ
లోయ వెడలుట సబబు కాదని
మారు జాబున పలికి నెహ్రూ
లోయ వాసుల మదుల నిలిచెను

ఢిల్లి జరిగెడి చర్చలందున
నెహ్రూ తప్పక ఉండ వలెనని
దేస నేతలు నొక్కి పలుకగ
వినక తప్పని నెహ్రూ వెడలెను

1947:
అంతలోనే, భరత మాతకు
దాస్య శృంఖల వీడి పోయెను
నెహ్రూ ఒత్తిడి సేయ, షేక్కూ
దాస్య శృంఖల వీడి పోయెను

స్వేచ్ఛ కలిగిన క్షణము నందే
భరత ఖండము చీలి పోయెను
మతము మాటున పొంచి ఉన్న
దానవత్వము బలిని కోరెను

మతం పేరున జరిగె ఘోరం
దేశమంతా చిందె రక్తం
షేకు సాహెబ్ బోధ సేయగ
లోయ మాత్రం శాంతి వాసం

"శాంతి కోరే మతం మనది
గాంధి జూపిన బాట మంచిది
మతము మత్తున మునిగి పోయిన
ఒరుల నేరం మనము సేయం

ప్రజల బాగే అసలు పట్టని
రాజు మొదలు గద్దె దిగవలె
పిదప జనులే నిర్ణయిత్తురు
లోయ భవితను, లోయ నేతను"

అనిన షేకును జనులు మెచ్చిరి
పాకు మాత్రం కోరె భాగం
దాడి చేసెను పఠాన్ దండులు
రాజు ముందుగ పారిపోయెను

లోయ వాసుల కండ నిలువగ
చట్ట అనుమతి లేక పోయెను
నెహ్రూ షేకులు చింత సేసిరి
నిర్ణయించిరి ఒక్క పథకము

రాజు లోయను అప్పగించును
భరత సేనలు లోయ కేగును
పాకు దాదిని త్రిప్పి కొట్టిన
పిదప జనులే నిర్ణయిత్తురు

మిత్రులిరువురి మదుల యందున
కరుడు గట్టిన ప్రజా స్వామ్యం
విలువ నిలిపెను వారి పథకము
జనుల మాటే తుదకు వేదం.

1947:
భరత సేనలు అండ నిలిచిరి
పాకు దాడిని త్రిప్పి కొట్టిరి
శాంతి కోసం ప్రాకు లాడే
నెహ్రూ చేసెను సంధి చివరకు

పోరు ముగిసెను పాకు ఓడెను
లోయ జరిగిన జైత్ర సభలో
షేరు షేకు కు నెహ్రూ చెప్పెను
"మీదు మైత్రిని వీడ మెన్నడు"

సంత సిల్లిరి లోయ వాసులు

లోయ భవితను నిర్ణయింపగ
జరిగె నెన్నిక చట్ట సభలకు (1951)
షేకు సాహెబ్ జయము పొందగ

చట్ట సభలో జరిగె చర్చలు
షేకు సాహెబ్ నొక్కి పలికెను
భరత దేశం దారి మంచిది
లోయ వాసులు భారతీయులు

చట్ట సభలో కొద్ది సభ్యులు
ఇతర మార్గం గూర్చి పల్కిరి
షేకు మాత్రం గాంధి మార్గం
వీడ లేదు, వీడ బోడు

1953:
షేకు అంటే పడని వారలు
మతం మత్తున తూగు వారలు
అతని మార్గం పాకు వైపని
నింద వేసిరి, తప్పు జేసిరి

లోయ వాసుల మంచి మనసుల
భారతీయులు తొంగి చూడరు
మతం కట్టిన కళ్ళ గంతలు
చూడ నీయవు, చూప నీయవు

ప్రజా స్వామ్యం మాట లందే
చేత మాత్రం రాజ కీయం
లోయ వాసులు దగ్గరైనా
దేశ వాసులు నిల్చె దూరం

చాందసీయులు కుట్ర జేసిరి
షేరు షేకును గద్దె దింపిరి
జనుల నేతను ఖైదు సేయగ
లోయ వాసులు ఖిన్ను లాయెను

నిజం తెలిసిన నెహ్రూ కూడా

మారు పల్కడు, అడ్డూ చెప్పడూ
దేశ మంతా దాల్చె మౌనం
లోయ వారికి చేసె ద్రోహం

ఎన్ని మారులు చెరను పడినను
రుజువు కాదు దేశ ద్రోహం
షేకు వంచన సేయ జాలడు
భరత మాతను వీడ జాలడు(1958)

షేరు షేకుని ఖైదు చేసి
ఎన్ని ఏళ్ళో గడిచిపోయెను
తప్పు తెలిసిన నెహ్రూ చివరికి
షేరు షేకుని విడచి పెట్టెను(1964)

మతం పేరున దేశ విభజన
తెలివి కాదని, సబబు కాదని
హిందు, పాకులు తిరిగి కలిసే
దారి కోసం షేకు వెదకెను

షేకు మనసుని పూర్తి గెరుగని
పాకు వారలు షేక్ను పిలిచెను
పాకు వెళ్ళిన షేకు మాత్రము
గాంధి మార్గము బోధ సేసెను

ఇంతలోనే, కన్ను మూసెను
షేరు షేకుకు ఆప్త నెహ్రూ
క్రుంగి పోయిన షేకు సాహెబ్
పాకు వెడలి తిరిగి వచ్చెను

1964-1975:
ఎన్ని ఏళ్ళో, ఎన్ని జైల్లో
షేకు మాత్రము పోరు వీడడు
తనను నమ్మిన లోయ జనులకు
ప్రాణమివ్వక విశ్రమించడూ

నిజము తెలియని వారలెన్నో
నింద లేసెను షేరు షేక్ పై

షేకు మాత్రము భారతీయుడు
అసలు సిసలుగ ప్రజల వీరుడు

1975-1982:
లోయ వాసుల కలలు పండగ
షేకు గెలిచెను తుదకు సమరం
తిరిగి షేకుకు లోయ వాసులు
వోటు ద్వారా కట్టె పట్టం

పుట్టి పెరిగిన లోయ నందున
సాటి వారల దీన బ్రతుకులు
వృద్ధి చెందగ, దీప్తి నొందగ
ప్రాణమంతయు ధార వోసిన
అమరవీరుడు షేకు అబ్దుల్

ఎంత మందో మతం మత్తున
తనను నమ్మక హింస సేయగ
తాను మాత్రం గాంధి మార్గం
ప్రజా స్వామ్యం వీడ జాలని
సమర యోధుడు షేకు అబ్దుల్